RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

గురువారం 16 జూలై 2026 | ఎడిటర్ : ఈథ సుజాత | సంపుటి : 12 | సంచిక : 316 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు


సెల్ : 76740 77551

## ప్రాథమిక నివేదికలో కీలక అంశాలు



- రామమందిర విరాళాల వ్యవహారం
- 24-48 గంటల్లో యూపీ ప్రభుత్వానికి సిట్ తుది నివేదిక!
- ముగింపు దశకు రామమందిర విరాళాల దుర్వినియోగ ఆరోపణలపై సిట్ దర్యాప్తు
- 70 అనుమానాస్పద ఘటనలు సీసీటీవీలో గుర్తించినట్లు ప్రాథమిక నివేదిక వెల్లడి
- దర్యాప్తు కోరిన పిటిషన్లపై కేంద్రం, యూపీ ప్రభుత్వం, ట్రస్ట్‌కు సుప్రీంకోర్టు నోటీసులు

## పార్లమెంట్‌లో స్మార్ట్‌వాచ్‌లు, స్మార్ట్‌గ్లాసులకు నో



- ఎంపీలకు లోక్‌సభ సచివాలయం సూచనలు
- వర్షాకాల సమావేశాల నేపథ్యంలో లోక్‌సభ సచివాలయం బులెటిన్ విడుదల
- భద్రత, వ్యక్తిగత గోప్యత దృష్ట్యా స్మార్ట్ పరికరాలు ధరించవద్దని సూచన
- పార్లమెంట్ ఆవరణలో ధర్నాలు, ప్లకార్డులు, ఏఐ పోస్టర్ల ప్రదర్శనకూ నిషేధం



### కాళేశ్వరానికి ఓనర్ రాష్ట్రమే..

# కేంద్రం కాదు

- గురువు కోసమే రేవంత్ నీళ్లు వదిలేస్తున్నడు..
- కాళేశ్వరం నింపకపోవడం రేవంత్ నేరపూరిత చర్య
- ఎన్‌డీఎస్‌ఏను అడ్డుపెట్టుకొని సీఎం డ్రామాలు
- మేడిగడ్డ వద్ద కాఫర్‌డ్యామ్ కట్టి నీళ్లివ్వాలి
- ఇంజినీర్ల రిపోర్టును ఎందుకు దాచారు?
- నీళ్లిస్తే కేసీఆర్‌కు పేరొస్తుందనే అసూయ
- రైతులు రక్తం ఇస్తున్నా కాంగ్రెస్‌కు పట్టదా?
- సర్వేల ఫలితాలు చూశాకే రేవంత్‌లో గాభరా
- సీఎంతో నా పోరాటం.. రాష్ట్ర ప్రజల కోసమే
- అడ్డగోలు మాటలపై రాహుల్ ఏం చేస్తున్నరు?
- వచ్చే ఏడాది రాష్ట్రంలో పాదయాత్ర చేస్తా
- ఢిల్లీలో చిట్‌చాట్‌లో కేటీఆర్

హైదరాబాద్

కాళేశ్వరంలో నీళ్లు నింపకపోవడం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్దేశపూర్వకంగా చేస్తున్న నేరపూరిత చర్య అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఎల్ నినో లాంటి తీవ్ర కరువు పరిస్థితుల్లోనూ ఏపీ రైతులకు అక్కడి ప్రభుత్వం ఎంతో బాగా కాపాడుకొంటుంటే.. రేవంత్‌రెడ్డి ఎన్డీఎస్ఏను - మిగతా3లో

# అమెజాన్‌తో ఫ్యూచర్

- ఫార్చ్యూన్--500 కంపెనీలను ఆకర్షించడానికి దోహదపడుతుంది
- అమెజాన్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి
- ఈ సంస్థ తన కార్యకలాపాలను మరింత విస్తరించాలి..
- రూ.60 వేల కోట్లు కాదు రూ. లక్ష కోట్ల పెట్టుబడి పెట్టాలి
- ఈస్థాయి పెట్టుబడులు వస్తేనే 2034కి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ సాధ్యం
- పరిశ్రమలకు అవసరమైన వసతుల ఏర్పాటుకు, అనుమతులివ్వడానికి సిద్ధం
- ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్ల కోసం భూములు త్యాగం చేసిన రైతులను గుర్తుంచుకుంటామన్న సీఎం
- రైతు కుటుంబాలకు నష్ట పరిహారం, ఉపాధి అవకాశాలు ఇవ్వాలని ఆదేశం



హైదరాబాద్

రాష్ట్రంలో అమెజాన్ లాంటి సంస్థలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావడం ఫ్యూచర్ సిటీలో ఇతర కంపెనీలు, పరిశ్రమల ఏర్పాటుకు దోహద పడుతుందని సీఎం రేవంత్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఫార్చ్యూన్--500 కంపెనీలను ఆకర్షించడానికి ప్రధాన పరిశ్రమగా అమెజాన్ దోహదపడుతుందని అన్నారు. ఈ సంస్థ తన కార్యకలాపాలను మరింతగా విస్తరించాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం భారత్ ఫ్యూచర్ సిటీలో మిగతా3లో

# చైనాతో పోటీ

- విద్యార్థులు క్రీడల్లో రాణించాలి
- మీ భవిష్యత్తుకు నాదీ హామీ
- గత ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిందన్న సీఎం రేవంత్ రెడ్డి
- విద్యార్థులకు తెలంగాణ విద్యా కిట్ అందించనున్నామని వెల్లడి
- ప్రభుత్వ పాఠశాలపై ప్రత్యేకమైన దృష్టి పెట్టామన్న సీఎం



హైదరాబాద్

గత ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేకపోవడం కారణంగానే విద్యార్థులు చేరలేదని, అధికశాతం మంది ప్రైవేటు స్కూళ్ల వైపు మళ్లారని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సర్కారు బడులపై ప్రత్యేక దృష్టిసారించామని, ఉపాధ్యాయుల సిబ్బంది సమస్యలు పరిష్కరించామని సీఎం తెలిపారు. వనపర్తి జిల్లా కొత్తకోటలో బాలికల హైస్కూల్‌కు - మిగతా3లో



## తెలంగాణలో ఎస్ఐఆర్ గడువు పెంపు

- ఎన్నికల సంఘం ప్రకటన
- తెలంగాణ ఓటరు జాబితా సవరణ షెడ్యూల్‌లో మార్పులు
- బీఎల్వోలు ఇంటింటి సర్వే ఆగస్టు 3 వరకు నిర్వహణ
- అక్టోబర్ 12న తుది ఓటరు జాబితా విడుదల

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ గడువు పది రోజులు పొడిగించారు. ఈ నెల 24న పూర్తి కావల్సిన ఎన్యుమరేషన్ ప్రక్రియను ఆగస్టు 3వ తేదీ వరకు పొడిగిస్తూ కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్ణయం తీసుకుంది. ముసాయిదా జాబితా ఆగస్టు 10న పబ్లిష్ కానుంది. - మిగతా3లో

## అమెరికాలో ట్రంప్ చిత్రంతో కొత్త డాలర్ నాణెం




- అమెరికా 250వ స్వాతంత్ర్య వార్షికోత్సవం సందర్భంగా కొత్త నాణెం
- ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ చిత్రంతో 1 డాలర్ నాణెం విడుదల
- దేశభక్తికి, స్వేచ్ఛకు ప్రతీకగా ఈ నాణెం అని తెలిపిన ట్రెజరీ విభాగం



## దేశవ్యాప్తంగా ఓటరు జాబితాల ప్రక్షాళన

- ఓటర్ల జాబితా ప్రక్షాళనకు ఈసీ చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్
- నకిలీ, వలస వెళ్లిన ఓటర్లను తొలగించి, అర్హులను చేర్చడమే లక్ష్యం
- ఇప్పటికే ముగిసిన రెండు దశలు
- ఏపీ, తెలంగాణ సహా 16 రాష్ట్రాల్లో మూడో దశ సర్వే
- ఏపీలో ఇంటింటి సర్వే గడువు జూలై 24 వరకు పొడిగింపు




## మీ బ్యాంకు లావాదేవీలపై ఐటీ నిఘా

- ఈ పొరపాట్లు చేస్తే నోటీసులు ఖాయం!
- సేవింగ్స్ ఖాతాలో రూ.10 లక్షలు దాటిన నగదు డిపాజిట్లపై ఐటీ శాఖ దృష్టి
- క్రెడిట్ కార్డు బిల్లులకు రూ.10 లక్షలు దాటిన చెల్లింపులపై నిఘా
- రూ.30 లక్షలు దాటిన ఆస్తి కొనుగోలు, అమ్మకాలపై సమీక్ష
- లావాదేవీలకు, ఐటీఆర్‌కు పొంతన లేకపోతే భారీ జరిమానా ప్రమాదం

మహాన్ న్యూస్

# తానూరు మండలంలో జవ్లా-బి, కోలూర్ గ్రామాల్లో ఆరోగ్య మౌలిక వసతుల అభివృద్ధికి శ్రీకారం

:ముధోల్ ఎమ్మెల్యే శ్రీ పవార్ రామారావు పటేల్ గారు.

**నిర్మల్ జిల్లా మహాన్ న్యూస్, శ్రీనివాస్ ముధోల్ నియోజకవర్గం, జులై 15** నిర్మల్ జిల్లా తానూర్ మండలంలో గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా తానూర్ మండలంలోని జవ్లా-బి గ్రామంలో ఆయుష్మాన్ భారత్ పథకం కింద నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవనాన్ని, ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడను ముధోల్ శాసనసభ్యులు శ్రీ పవార్ రామారావు పటేల్ గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం కోలూర్ గ్రామంలో నూతన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గతంలో చిన్న చిన్న ఆరోగ్య సమస్యలకే ప్రజలు పట్టణాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం గ్రామాలకే వైద్య సేవలు చేరేలా ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాల నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు. ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తానూర్ మండల అభివృద్ధికి అత్యంత కీలకమైన 27 ప్యాకేజ్ పనులు పూర్తయితే మండలం పూర్తిగా సస్యశ్యామలం అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సాగునీటి వసతులు మెరుగుపడి వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటాయని, రైతుల ఆర్థిక పరిస్థితి మరింత బలోపేతం అవుతుందని అన్నారు. ఈ అంశాలను తాను పలుమార్లు తెలంగాణ శాసనసభలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. వ్యవసాయాభివృద్ధికి గ్రామీణ రహదారులు కూడా ఎంతో కీలకమని పేర్కొన్న ఎమ్మెల్యే, రైతులు తమ పంట పొలాలకు సులభంగా వెళ్లేందుకు అవసరమైన వ్యవసాయ రహదారులను కేంద్ర ప్రభుత్వ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించుకోవాలని సూచించారు. రైతులందరూ ఐక్యంగా ముందుకు వచ్చి గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ప్రభుత్వ



పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామాల అభివృద్ధికి విద్య, వైద్యం, సాగునీరు, రహదారులు వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైద్య శాఖ సిబ్బంది, మండల నాయకులు, రైతులు, గ్రామ పెద్దలు, మహిళలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# తెలంగాణను ప్రపంచంలోనే అత్యుత్తమ పెట్టుబడుల గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

ఖభారత్ ఫ్యూచర్ సిటీలో అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ూబొ) డేటా సెంటర్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. తెలంగాణను ప్రపంచంలోనే అత్యంత అభివృద్ధి చెందిన పెట్టుబడుల గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. బుధవారం భారత్ ఫ్యూచర్ సిటీలో అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ూబొ) డేటా సెంటర్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా ప్రపంచ స్థాయి, కాలుష్యరహిత, అత్యాధునిక నగరాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. గతంలో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌కు 100కు పైగా దేశాల ప్రతినిధులు, వేలాది కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారని, ఫార్చ్యూన్--500 సంస్థల పెట్టుబడులను తెలంగాణకు ఆకర్షించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. ప్రస్తుతం దేశ జనాభాలో తెలంగాణ వాటా సుమారు 2.5 శాతం మాత్రమే ఉన్నప్పటికీ, దేశ జీడీపీలో రాష్ట్రం వాటా 5 శాతం ఉందని, దానిని 2047 నాటికి 10 శాతానికి పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ లక్ష్య సాధనకు భారీ పెట్టుబడులు, అత్యాధునిక మౌలిక వసతులు, విస్తృత ఉపాధి అవకాశాలు అవసరమని పేర్కొంటూ, తెలంగాణ--2047 అభివృద్ధి విధానాన్ని అంతర్జాతీయ నిపుణుల సూచనలతో రూపొందించినట్లు తెలిపారు. సింగిల్ విండో విధానం, పారదర్శక అనుమతుల వ్యవస్థ, వేగవంతమైన భూ కేటాయింపులతో పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణాన్ని ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. పెట్టుబడిదారుల సమస్యలను ప్రతి నెల స్వయంగా సమీక్షించి తక్షణ పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు. పారిశ్రామిక, పర్యాటక, ఇంధన, క్రీడలు, ఆరోగ్యం, సంక్షేమ రంగాలకు సమగ్ర విధానాలను రూపొందించామని, నాణ్యమైన విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ద్వారా యువతకు ప్రపంచ స్థాయి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అమెజాన్ డేటా సెంటర్ ఏర్పాటుతో తెలంగాణలో డేటా సెంటర్ ఎకోసిస్టమ్ మరింత బలోపేతం అవుతుందని, దీనివల్ల ఐటీ, సాఫ్ట్‌వేర్, అనుబంధ పరిశ్రమలు పెద్ద ఎత్తున రాష్ట్రానికి వచ్చే



అవకాశముందని తెలిపారు. హైదరాబాద్‌ను కాలుష్యరహిత, సుస్థిర మహానగరంగా తీర్చిదిద్దేందుకు ఎలక్ట్రిక్ బస్సులు, ఈవీ వాహనాలకు ప్రోత్సాహకాలు, పన్ను మినహాయింపులు వంటి చర్యలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఢిల్లీ కాలుష్యం, ముంబై వరదలు, బెంగళూరు ట్రాఫిక్ సమస్యలు వంటి పరిస్థితులు హైదరాబాద్‌లో తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో నగరాభివృద్ధి చేపడుతున్నామని తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్ వెలుపల, రీజినల్ రింగ్ రోడ్ లోపల ఉన్న విస్తార ప్రాంతాన్ని తయారీ పరిశ్రమల కేంద్రంగా అభివృద్ధి చేసి, విద్యుత్, నీరు, భూమి, అనుమతులు, నైపుణ్యంతో కూడిన మానవ వనరులను అందుబాటులో ఉంచడం ద్వారా భారీ పెట్టుబడులను ఆకర్షించి లక్షలాది ఉద్యోగాలను సృష్టిస్తామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా రైతులు ఫ్యూచర్ సిటీ, రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్ల అభివృద్ధి కోసం భూములు అందించి రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న సహకారాన్ని ప్రభుత్వం ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటుందని తెలిపారు. రైతులకు న్యాయమైన, మెరుగైన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. చివరగా అమెజాన్ వెబ్ సర్వీసెస్ యాజమాన్యానికి, ప్రతినిధులకు అభినందనలు తెలియజేస్తూ, అవసరమైన అన్ని అనుమతులను ప్రభుత్వం అత్యంత వేగంగా మంజూరు చేస్తుందని హామీ ఇచ్చారు. తెలంగాణ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములుగా కొనసాగాలని సంస్థను కోరారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టి నాయకత్వంలో తెలంగాణను 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ూబొ) డేటా సెంటర్‌కు భూమిపూజ కార్యక్రమం నిర్వహించడం తెలంగాణకు గర్వకారణమని



పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు రాష్ట్రంలో డిజిటల్ మౌలిక సదుపాయాల విస్తరణకు, పెట్టుబడుల ఆకర్షణకు, ఉపాధి అవకాశాల కల్పనకు కీలక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వం పరిశ్రమలకు నియంత్రణ సంస్థగా కాకుండా సహాయకుడిగా (ఖీుఎఅశ్రీఱ్శీ) వ్యవహరిస్తోందని, పెట్టుబడిదారులకు అవసరమైన భూమి, అనుమతులు, మౌలిక సదుపాయాలు వేగంగా అందించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యతగా భావిస్తోందన్నారు. రాష్ట్రంలో ప్రత్యేక డేటా సెంటర్ పార్క్ ఏర్పాటు చేసి, నిరంతర విద్యుత్ సరఫరా, నీటి వసతి, రహదారులు, కనెక్టివిటీతో కూడిన సమగ్ర మౌలిక సదుపాయాలను కల్పించనున్నట్లు తెలిపారు. కృత్రిమ మేధస్సు (ూ×) విస్తరణతో పెరుగుతున్న డేటా ప్రాసెసింగ్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని తెలంగాణను అత్యాధునిక డిజిటల్ మౌలిక వసతుల కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీని పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక విధానాలు, వేగవంతమైన అనుమతి వ్యవస్థతో రూపొందించామని, పెట్టుబడిదారులు ఆశించిన దానికంటే వేగంగా సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి, ప్రభుత్వ సలహాదారు కె. రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఖీజణూ) కమిషనర్ శశాంక, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు కె.కిరణ్మయి, కె.చంద్రారెడ్డి, అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధులు విక్రమ్, అనురాగ్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి రంగారెడ్డి జిల్లా గారిచే జారీ చేయనైనది.

# ..డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాటానికి మరో అడుగు

**వైఎం తండాలో ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో వ్యతిరేక కమిటీ ఏర్పాటు**

**జీవో 641 రద్దు వరకు ఉద్యమం కొనసాగిస్తామని స్పష్టం**

**కమిటీ అధ్యక్షుడిగా మిట్టు నాయక్**

**ఉపాధ్యక్షులుగా రాంచందర్ నాయక్, రుప్ల నాయక్**

**ప్రధాన కార్యదర్శిగా బిచ్య నాయక్**

**షాద్ నగర్ మహాన్ న్యూస్ జులై 15 :** సిద్ధాపూర్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ కొనసాగుతున్న ఉద్యమానికి మరో బలమైన ఊతం లభించింది. వైఎం తండాలో లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు రాంబాల్ నాయక్ ఆధ్వర్యంలో డంపింగ్ యార్డ్ వ్యతిరేక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులను ప్రకటించారు. సలహాదారులుగా ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాల్ నాయక్, మేకగూడ సర్పంచ్ రామావత్ రాజు నాయక్‌ను నియమించారు. కమిటీ అధ్యక్షుడిగా మీట్టు నాయక్, ఉపాధ్యక్షులుగా రాంచందర్ నాయక్, రుప్ల నాయక్, ప్రధాన కార్యదర్శిగా బిచ్య నాయక్, కార్యదర్శులుగా ఎల్. గోపాల్ నాయక్, సిద్ధాపూర్ సర్పంచ్ బసు నాయక్, రెడ్యా నాయక్, బాబురాజ్ నాయక్, వైఎం తండా సర్పంచ్ గోవింద్ నాయక్, పి. రమేష్ నాయక్, ఉపసర్పంచ్ వి. రాందాస్ నాయక్, లక్ష్మణ్ నాయక్‌లను నియమించారు. ఈ సందర్భంగా రాంబాల్ నాయక్ మాట్లాడుతూ, సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, భవిష్యత్ తరాల జీవన ప్రమాణాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం సమంజసం కాదని అన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటును పూర్తిగా రద్దు చేయడమే తమ లక్ష్యమని, అందుకోసం పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.







ప్రభుత్వం ప్రజల మనోభావాలను గౌరవించి ప్రతిపాదిత డంపింగ్ యార్డ్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డ్ రద్దయ్యే వరకు ఉద్యమం ఆగదని, అవసరమైతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని కమిటీ నాయకులు స్పష్టం చేశారు..

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు మైకుసెట్ బహుమతిగా అందించిన రాజు డాక్టర్ (ఆర్.యం .పి)



**నిర్మల్ జిల్లా మహాన్ న్యూస్, శ్రీనివాస్ ముధోల్ నియోజకవర్గం, జులై 15** నిర్మల్ జిల్లా తానూరు మండలం తానూరులో తానూరు మండల ప్రాథమిక పాఠశాలకు 15000/- రూ.గల మైకు స్పీకర్ బహుమతిగా అందించిన తానూరు మండల అర్. యం. పి. డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రాజు గారు. అలాగే తన వైద్యశాల లో పిల్లలకు ఉచిత వైద్యం ఇప్పిస్తానని తన మంచి హృదయస్వభావన్నీ చాటుకున్న రాజు డాక్టర్ గారు. ఈ కార్యక్రమం లో రాజు డాక్టర్ గారు, యం.ఈ.ఓ.నరేందర్ గారు, గంగా చరణ్, భోజవ్వ,తానూరు శ్రీ విట్టళేశ్వరఆలయ కమిటీ అధ్యక్షులు పోశెట్టి గారు, గణేష్ గారు పాల్గొన్నారు

## ముద్రగడ పద్మనాభం గారికి మృతి కి సంతాపం తెలిపిన మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు.



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పిఎసి సభ్యులు కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం గారి మృతికి సంతాపంగా ఈరోజు నందిగామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు మొండితోక జగన్మోహనరావు గారి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కాపు నేతలు, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జగన్మోహనరావు గారు మాట్లాడుతూ ముద్రగడ పద్మనాభం గారు నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా, మంత్రిగా, పార్లమెంటు సభ్యులుగా సుదీర్ఘకాలం ప్రజా సేవలో సేవలందించారని, కాపునాడు ఉద్యమంలో వంగవీటి మోహన్ రంగా గారితో కలిసి వారి హక్కుల కోసం ఉద్యమించారని వారి చేసిన సేవలను కొనియాడారు. ఆయన పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

## తంగెళ్లపల్లి రైతు వేదికలో కార్యక్రమంలో పాల్గొన్న కొందుర్గ్ జడ్పీటీసీ తనయుడు రామకృష్ణ



**షాద్ నగర్ మహాన్ న్యూస్ జులై 15:** నియోజకవర్గం లోని కొందరు మండలంలో తంగెళ్లపల్లి గ్రామ రైతు వేదికలో నిర్వహించిన 'సార్' కార్యక్రమంలో కొందుర్గ్ జడ్పీటీసీ తనయుడు రామకృష్ణ పాల్గొన్నారు. కార్యక్రమంలో డిప్యూటి సర్పంచి నర్సింలు గౌడ్ గారు ,వార్డు మెంబర్ ప్రవీణ్ ,ప్రజ పక్షం రీపోర్టార్ వెంకటేశ్ గౌడ్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

## భూపేంద్ర పటేల్ గారి జయంతి సందర్భంగా అభినందనలు తెలుపుతూ కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు భూపేంద్ర రజినీకాంత్ బాయ్ పటేల్ గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు శు భాభివందనాలు మరియు ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం భూపేంద్ర రజినీకాంత్ భాయ్ పటేల్ గుజరాత్ రాష్ట్రానికి చెందిన రాజకీయ నాయకుడు అతను 2021 సెప్టెంబర్ 13న గుజరాత్ కు 17వ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాడు గుజరాత్ 17 ముఖ్యమంత్రి



అధికారంలో ఉన్న వ్యక్తి అధికార ప్రారంభం 13 సెప్టెంబర్ 2021 వ్యక్తిగత వివరాలు జననం 15 జులై 1962 వయస్సు 64 జాతీయత భారతదేశ రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ ఇతర రాజకీయ పార్టీలు నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ జీవిత భాగస్వామి హే టెల్ పటేల్ నివాసము శిలాజ హేమదాబాద్ భారతదేశం మృతి రాజకీయ నాయకుడు సివిల్ ఇంజనీర్ బిల్డర్స్ వ్యక్తిగత జీవితం పటేల్ 15 జులై 1962 గుజరాత్ రాష్ట్రం అహమదాబాద్ లోని కడప పాటిదర్ కుటుంబంలో జన్మించినాడు అహ్మదాబాద్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో సివిల్ ఇంజనీరింగ్ లో 1982లో డిప్లమా పూర్తి చేశాడు ఈరోజు వీరి యొక్క జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బిసి ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో గౌరవం మంత్రివర్యులు డాక్టర్ తంగబాలు గారిచే శ్రమశక్తి అవార్ గ్రహిత కర్నాటి మనోహర్ మహేశ్వరం

# గ్రామీణ ప్రాంతాలను పట్టణాలకు దీటుగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం

**మోత్కులగూడలో రూ.1.71 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**


**షాద్ నగర్ ప్రజావాణి జూలై 15:** గ్రామీణ ప్రాంతాలను పట్టణాలకు ఏమాత్రం తీసిపోని విధంగా అన్ని మౌలిక వసతులతో అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు. బుధవారం నందిగామ మండలం మోత్కులగూడ గ్రామంలో డీఎంఎఫ్‌టీ నిధులతో రూ.5.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులు, రూ.5.50 లక్షల అండర్ డ్రైనేజ్ నిర్మాణం, అలాగే మోత్కులగూడ--కేసారం గ్రామాల మధ్య రూ.1.60 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఫరూక్‌నగర్ నుంచి ఈదులపల్లి వరకు ఎంఎంఆర్ గ్రాంట్స్ కింద రూ.5.60 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారులు, పారిశుద్ధ్య సౌకర్యాలు, మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. గత పదేళ్లలో గ్రామాల అభివృద్ధిని బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమర్శించిన ఎమ్మెల్యే శంకర్, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల రూపురేఖలు మారేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందన్నారు. పారదర్శక పాలనతో ప్రతి రూపాయి ప్రజల అభివృద్ధికే ఖర్చు చేస్తున్నామని, గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ చక్రధర్ గౌడ్, మాజీ ఎంపీపీ ఎం. శివశంకర్ గౌడ్,



మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దేపల్లె కుమార్ గౌడ్, మాజీ అధ్యక్షుడు జంగ నరసింహులు, మోత్కులగూడ సర్పంచ్ జట్టు లావణ్య రమేష్, పలువురు సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దుర్గాబాయి దేశ్ ముఖ్ జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులు అర్పిస్తూ కర్నాటి మనోహర్


**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు దుర్గాబాయి దేశముఖ్ గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శు భాకాంక్షలు శుభాభివందనాలు మరియు ఘన నివాళు లర్పిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం భారతీయ స్వాతంత్ర సమరయో ది రాజకీయ మరియు సామాజిక ఉద్యమకారుని దుర్గా వై దేశముఖ 15 జులై 1909 రోజున జన్మించినారు , 9 మే 1981 రోజున మరణించినారు భారత స్వాతంత్ర సమరయోధురాలు సంఘసంస్కర్త రచయిత్రి న్యాయవాది సామాజిక కార్యకర్త చెన్నై హైదరాబాద్ లలో ఉన్న ఆంధ్రమైన సభలను హోమీ స్టాపించింది ఆమె భారత దేశ రాజ్యాంగ సభ భారతదేశ ప్రణాళిక సంఘ సభ్యులు ఆమెను భారతదేశంలో సామాజిక సర్విస్ మదర్ గా పిలిచేవారు ఆమె నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఉమెన్ ఎడ్యుకేషన్ కు మొదటి చైర్ పర్సన్ గా వ్యవహరించింది జన్మస్థలము 15 జులై 1909 రాజమండ్రిలో జన్మించినారు వీరి యొక్క మరణము , 9 మే 1981 వృత్తి న్యాయవాది సంఘసేవ పేరు పడ్డది ఆంధ్ర మహిసవ భాగస్వామి సిడి దేశముఖ తల్లితండ్రులు రామారావు తండ్రి కృష్ణవేణి తల్లి దుర్గాబాయి దేశ్ముఖ్ మద్రాసు ప్రెసిడెన్సి ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లోని రాజమండ్రిలో 15 జులై 1909 రోజున మధ్యతరగతి దేశ బ్రాహ్మణ కుటుంబంలో రామారావు కృష్ణవేణి దంపతులకు జన్మించింది 8 ఏళ్ల వయసులోనే ఆమెకు తన మేనమామ సుబ్బారావుతో వివాహం అయింది ఆ తరువాత ఆమె ఆ వివాహాన్ని వ్యతిరేకించి ఆమె నిర్ణయాన్ని తండ్రి సోదరుడు అంగీకరించారు బాల్యం నుండి ప్రతిభా పాటవాలను కనబరుస్తూ పది సంవత్సరాల వయసులోనే హిందీలో పాండిత్యాన్ని సంపాదించింది హిందీ పాఠశాలలను నెలకొల్పి అన్ని వయసుల వారికి విద్యాబోధన అందించింది బెనారసి విశ్వవిద్యాలయం నుండి మాట్రిక్యులేషన్ ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి పొలిటికల్ సైన్స్ 1942లో ఎల్ ఎల్ బి పూర్తి చేసింది న్యాయ శాస్త్రం చదివిన తర్వాత మద్రాసు హై కోర్టు వద్ద సాధన ప్రారంభించింది స్వాతంత్ర పోరాటం దుర్గాబాయి దేశముఖ చిన్ననాటి నుండి స్వాతంత్ర పోరాటంలో పాలు పంచుకుంది తన 12 ఏళ్ల వయసులో ఆంగ్ల విద్యపై పోరాటం ప్రారంభించింది ఆమె రాజమండ్రిలో బాలికలకు హిందీలో విద్యను అందించడానికి బాలిక హిందీ పాఠశాలను ప్రారంభించింది తెలుగు గడ్డపై మహాత్మా గాంధీ రాకను పురస్కరించుకుని 12 ఏళ్ల వయసులోనే ఆమె విరాళాలను సేకరించి ఆయనకు అందజేసింది మహాత్ముని సూచన మేరకు మారు ఆలోచించకుండా తన చేతులకు ఉన్న బంగారు గాజులను కూడా విరాళంగా అందించింది 1923లో కాకినాడలోని కాంగ్రెస్ సభలకు వాలంటీర్ గా పనిచేస్తూ నెహ్రూ ద టికెట్ లేని కారణం చేత ఆయనను అనుమతించక తన కర్తవ నిర్వహణకు గాను ఆయన నుండి ప్రశంసలు పొందింది ఆపై మహాత్ముని ఆంధ్ర పర్యటనలో ఆయన హిందీ ఉపన్యాసాలను తెలుగులోకి అనువదించి ఉప్పు సత్యాగ్రహములో పాల్గొని అరెస్టు కాపడింది స్వాతంత్ర కాలంలో ఉద్యమాల్లో పాల్గొని విరామ సమయాల్లో విద్యాభ్యాసం చేసి ఎం ఏ బి ఎల్ బి ఏ ఆనర్స్ చేసి న్యాయ కోవిదురాలిగా ప్రఖ్యాత క్రిమినల్ లాయర్ గా పేరుగాంచింది సామాజిక సేవలు దుర్గాబాయి అనేక మహిళా సంస్థలను సాంఘిక సంక్షేమ సంస్థలను ప్రారంభించి స్త్రీల అభ్యున్నతికి కృషి చేసింది ఆమె ఆధ్వర్యంలో 1937లో చిన్న పట్టణంలో ప్రస్తుతం చెన్నైలో ఆంధ్ర మహిళా సభ స్థాపింప బడింది 1937లో లిటిల్ లేడీస్ ఆఫ్ బృందావన్ అనే బాల సంఘాన్ని ప్రారంభించింది ఆమె 1941లో ఆంధ్ర మహిళ పత్రికను స్థాపించింది సంపాదకత్వ బాధ్యతలను నెరవేర్చింది 1948లో హైదరాబాద్లో ఆంధ్ర మహిళా సభను స్థాపించింది ఆంధ్ర విశ్వవిద్యాలయంలో మహిళ వసతి గృహ ఏర్పాటుపై పాటుపడడమే కాక రాష్ట్రమంతట ఎన్నో కళాశాలలు వసతి గృహాలు నరసింహులు వృత్తి విద్యా కేంద్రాలు నెలకొల్పింది చెన్నైలో 70 మంది కార్యకర్తలతో ఉదయ వనం అను పేరుతో సత్యాగ్రహ శిబిరం ఏర్పరిచింది 1953లో ఆర్థిక మంత్రి చింతామణి దేశ్ముఖ తో వివాహం జరిగింది 1971లో సాక్షరత భవన్ ని ప్రారంభించింది ఆంధ్ర విశ్వవిద్యాలయం దుర్గాబాయికి 1971లో గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది భారత రాజ్యాంగ నిర్మాణ సభలో 1946 నుండి 1950 వరకు సభ్యురాలుగా పనిచేసిన పిమ్మట 1952లో ప్లానింగ్ కమిషన్ సభ్యురాలిగా పనిచేసింది ఆ సందర్భంలో సిడి దేశముఖతో కలిగిన పరిచయం పరిణయానికి దారితీసింది వీరి వివాహం 1953 జనవరి 22న జరిగింది ఈవిడ 1953 ఆగస్టులో భారత ప్రభుత్వం చే నెలకొల్పబడిన కేంద్ర సాంఘిక సంక్షేమం బోర్డుకు వ్యవస్థాపక అధ్యక్షురాలిగా పనిచేసింది ఢిల్లీలో ఉన్న బ్లైండ్ రిలీఫ్ అసోసియేషన్కు అధ్యక్షురాలుగా పనిచేసింది అవార్డులు 1975 పద్మవిభూషణ్ అదే సంవత్సరం ఆవిడ భర్త సిడి దేశ్ముఖ్ కూడా పద్మ విభూషణ్ పొందాడు ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ 1971 నెహ్రూ లీటరసీ అవార్డు వయోజన విద్యా సేవలకు గుర్తింపు వచ్చింది యూనిస్కో నుండి పాల్ జి హాఫ్ మాన్ అవార్డు కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డు వారు 1998లో ఈవిడ పేరున డాక్టర్ దుర్గాబాయి దేశముకు అవార్డును నెలకొల్పారు ఈ




వార్షిక అవార్డు మహిళా అభ్యున్నతికి పాటుపడే స్వచ్ఛంద సంస్థకై ఉద్దేశించబడింది ఢిల్లీలో ఉన్న బ్లైండ్ రిలీఫ్ అసోసియేషన్ వారు 2006లో ఈవిడ పేరున దుర్గాబాయి దేశము కాలేజ్ ఆఫ్ స్పెషల్ ఎడ్యుకేషన్ నెలకొల్పారు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 1987లో నెలకొల్పబడిన సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్ 2006లో డాక్టర్ దుర్గాబాయి దేశముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్ గా నామకరణం చేశారు వీరి యొక్క మరణం, 9 మే 1981 హైదరాబాదులో మరణించినారు ఈరోజు దుర్గాబాయి దేశ్ముఖ గారి జయంతి సందర్భంగా వారికి మరొకసారి అభినందనలు శుభాకాంక్షలు శు భాభివందనాలు తెలుపుతూ శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళు లర్పిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో గౌరవ మంత్రివర్యులు డాక్టర్ తంగబాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ నిరంతర ప్రజాసేవకుడు నిస్వార్థ బీసీ ఉద్యమ నాయకుడు కర్నాటి

# జగన్నాథ రావు జోషి గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు స్వర్గస్తులు జగన్నాధ రావు జోషి గారి వర్ధంతి సందర్భంగా వారికి జనం నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం వీరి యొక్క జననము 23 జూన్ 1920 రోజున జన్మించినాడు 15 జులై 1991 రోజున మరణించినాడు భారతీయ జాతీయ నాయకుడు భారతీయ జనసం బి జె ఎస్ పార్టీ భారతీయ జనతా పార్టీ బిజెపి సీనియర్ నాయకుడు జీవిత ప్రారంభం జోషి 1920 జూన్ 23లో కర్ణాటకలోని నార్ గుండులో జన్మించిన నూతన్ మరాఠీ విద్యాలయం నుండి మెట్రిక్ లెసన్ సర్ పరుశురాంభవ్ కళాశాల నుండి ఇంగ్లీష్ హాన్స్ లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాడు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ భావజాలంతో ప్రేరణ పొంది పూణేలోని జన సంఘతో రాజకీయ జీవితాన్ని ప్రారంభించాడు రాజకీయ జీవితం జోషి మధ్యప్రదేశ్ నుండి జన సంఘ సభ్యునిగా 1967 భూపాల్ నుండి లోక్సభకు ఒకసారి 1971 షాజాపూర్ నుండి రెండుసార్లు ఎన్నికయ్యారు తరువాత 1978 నుండి 1984 వరకు రాజ్యసభ సభ్యులుగా పనిచేశాడు అతను 1984 లోక్సభ ఎన్ని కర్ణాటకలోనికల్లో పూణే నుండి బిజెపి అభ్యర్థిగా ఉన్నాడు జోషి ఆర్ఎస్ఎస్ పరివార్ జాతీయ రాజకీయ నాయకులలో గౌరవనీయమైన వక్త ఇతను గోవా విమోచన ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు కర్ణాటకలోని బి జె ఎస్ బిజెపిని నిర్మించడంలో అతని సహకారం అతని కర్ణాటక కేసరి కర్ణాటక సింహం అనే పేరును సంపాదించి పెట్టింది అతను హిందీ ఇంగ్లీష్ కన్నడ మరాటి వంటి అనేక




భాషలలో నిష్కలంగా రాజకీయ ప్రసంగాలు చేయగలరు అన్ని భాషలలో అతను స్థానిక పటిమతో మాట్లాడారు జోషి తన 71 వా ఏట 1991 జులై 15 రోజున మరణించినాడు ఈరోజు వీరి యొక్క వర్ధంతి సందర్భంగా వీరికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో గౌరవ మంత్రివర్యులు డాక్టర్ తంగబాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం

## తెలంగాణలో ఎస్ఐఆర్ షెడ్యూల్ సవరణ.. గడువు ఆగస్టు 3 వరకు పొడిగింపు..


**షాద్ నగర్ ఆర్డిఓ ఎన్ ఆర్ సరిత..**



**షాద్ నగర్ మహాన్ న్యూస్ జూలై 15:** తెలంగాణలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) షెడ్యూల్‌ను భారత ఎన్నికల సంఘం సవరించిందని షాద్‌నగర్ ఆర్డీవో ఎన్.ఆర్. సరిత తెలిపారు. సవరించిన షెడ్యూల్ ప్రకారం బీఎల్‌వోలు ఇంటింటి సర్వేను ఆగస్టు 3 వరకు నిర్వహించనున్నారు. ఆగస్టు 10న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయగా, అదే రోజు నుంచి సెప్టెంబర్ 9 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరిస్తారు. వాటి పరిష్కారం అక్టోబర్ 8 వరకు కొనసాగి, అక్టోబర్ 12న తుది ఓటరు జాబితా విడుదల చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఎన్నికల సంఘం ఈ సవరించిన షెడ్యూల్‌ను అధికారులు, రాజకీయ పార్టీలకు తెలియజేయాలని ఆదేశించినట్లు ఆర్డీవో వెల్లడించారు

## కోకా సుబ్బారావు జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులు అర్పిస్తూ కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు కోకా సుబ్బారావు గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు శు భాభివందనాలు తెలుపుతూ ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం కోకా సుబ్బారావు 15 జులై 1902లో జన్మించినారు వీరి మరణము, 6 మే 1976 రోజున మరణం ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు మొట్టమొదటి ప్రధాన న్యాయమూర్తి 9వ సుప్రీంకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించినారు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మొట్టమొదటి ప్రధాన న్యాయమూర్తి సుప్రీంకోర్టు



1955లో కోకా సుబ్బారావు ఫోటో

